క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన జనగామ నాయకులు



జనగామ: సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మన్ వేమెళ్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు తదితరులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దూర ప్రాంతం నుంచి వస్తున్న ముగ్గురు పేద విద్యార్థులకు దాత వెంకట్‌రెడ్డి సహకారంతో వారి తండ్రి సద్ది నరసింహారెడ్డి జ్ఞాపకార్థం సైకిళ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో స్వర్గం ప్రకాశం, శోభన్, కనకయ్య, పద్మజ, శ్రీధర్, సునిత, రమాదేవి, సరళ పాల్గొన్నారు.

ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



జనగామ రూరల్: ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల పెంబర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ చారి మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న కల్తీ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని వాటి పరిణామ లోపాలు గుర్తించాలన్నారు. నకిలీ వస్తువులు, పదార్థాలపై జాగ్రత్తలు వహించాలని అన్నారు. నిరోష, సంధ్యారాణి, కవిత, రజని, అఖిల, సౌమ్య పాల్గొన్నారు.

శఠగోపం బహూకరణ

దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి, సామాజిక సేవకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ కూతురు రాగ నక్షత్ర జన్మదినం పురస్కరించుకొని నాగేశం మహాదేవ, కంఠమహేశ్వర ఆలయాలకు వెండి ఆభరణాలతో కూడిన శఠగోపాలను బహూకరించారు. శ్రీకాంత్‌గౌడ్‌కు పూజారి మోటకోదూరు శ్రీనివాసశర్మ, భక్తరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి



దేవరుప్పుల : విద్యార్థులు ఇష్టపడి చదివి లక్ష్య సాధన చేరుకోవాలని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లి హైస్కూల్‌లో ఆయన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పలు సామగ్రి పంపిణీ చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానంలో ఉండేలా విద్యాబుద్ధులు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్‌ఎం కళావతి, జోగు నర్సయ్య, రాములు, సోమరాజు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని బచ్చన్నపేట ఎంపీటీసీ-1 నల్లగోని పుష్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ. 2.50లక్షల నిధులతో నిర్మించనున్న అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా నల్లగోని పుష్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగోని బాలకిషన్‌గౌడ్, బావండ్ల కృష్ణంరాజు, గోటి బుచ్చిరాజు, మోహిన్‌రెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌కు చెందిన పార్టీ నాయకులు శుక్రవారం కరీంనగర్‌లో కలిశారు. కరీంనగర్‌లో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మంత్రి పొన్నంను కొలిపాక సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి మెమెంటో అందించి, శాలువాతో సన్మానించారు. బీసీ కులగణన చేపట్టడంపై సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న దివ్య



తరిగొప్పుల: పోషణ మాసం ప్రతిజ్ఞ



బచ్చన్నపేట: మాట్లాడుతున్న మనోహర

స్టేషన్‌ఘన్‌పూర్: గర్భిణులు, చిన్న పిల్లల తల్లులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య అన్నారు. మండలంలోని ఇప్పగూడెంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మంజుల ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ దివ్య మాట్లాడారు. చిరుధాన్యాలు, తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులకు అవగాహన కల్పించారు. పోషకాహార లోపంతో రక్తహీనత వస్తుందని, రోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను జోడించాలన్నారు. తల్లిపాలతో శిశువుకు కావాల్సిన పోషకాలు లభిస్తాయని, ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, ఏడో నెల నుంచి అనుబంధ ఆహారం ఇవ్వాలని, రెండు సంవత్సరాల వయస్సు పూర్తయ్యేవరకు తల్లిపాలు కొనసాగించాలని చెప్పారు. గర్భిణులు, తల్లులు ఆకుకూరలు, నువ్వులు, బెల్లం, ఎండుఖర్జూర, అటుకులు, దానిమ్మ, సపోట ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

ఆకుకూరలు, సీజనల్ పండ్లు తీసుకోవాలి

తరిగొప్పుల: ఆకుకూరలు, సీజనల్ పండ్లు తీసుకోవడం వల్ల మహిళల్లో రక్తహీనతను నివారించవచ్చని ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఆరోగ్య ఉపకేంద్రం వైద్యురాలు గాయత్రి అన్నారు. మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆండాలు, రాధా పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

బచ్చన్నపేట: గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు, పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మనోహర అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీలు రక్త హీనతతో బాధపడుతుంటారని దాని నివారణకు సిరి ధాన్యాలను తీసుకోవాలన్నారు. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూస్తూ వారికి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్ బాల్‌లక్ష్మి, అలివేలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి



ఈరవెన్నులో శంకుస్థాపన చేస్తున్న నాయకులు

పాలకుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండలంలోని ఈరవెన్ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలకు గ్రామంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ సోమన్న, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. గూడూరులో శ్మశాన వాటిక, సీసీ రోడ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బెల్లి దేవేందర్, మురళీధర్‌రెడ్డి, లక్ష్మీపతి, పుల్లయ్య, మహేందర్, సాంబరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొడకండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఈజీఎస్ నిధుల ద్వారా నిర్మించే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. గ్రామాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎమ్మెల్యే సహకారంతో సదుపాయాలు కల్పిస్తామన్నారు. రామవరంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీటీసీ మణెమ్మ శంకుస్థాపన చేసారు. నాయకులు మహేందర్, నక్క సారయ్య, ఉప్పలయ్య, గిరగాని క్రాంతికుమార్‌గౌడ్, రామ్మూర్తి, సైదులు, శివారెడ్డి, పర్శరాములు, జగ్గయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రాల పరిశీలన



పరిశీలిస్తున్న సుధీర్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డివిజన్‌కేంద్రంలోని ఎస్‌ఎస్‌సీ పరీక్ష కేంద్రాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధీర్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులు, సౌకర్యాలు, ఫర్నీచర్, పరిసరాలు, టాయిలెట్లు తదితర విషయాలను పరిశీలించారు. ఘన్‌పూర్‌లో హోలీక్రాస్‌స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జెడ్పీఎస్‌ఎస్ పాఠశాల సెంటర్లను సందర్శించామని, బాగానే ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలి



నర్మెట: విద్యార్థులతో ఉపాధ్యాయులు



జెడ్పీ చైర్ పర్సన్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

నర్మెట: ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని మండలంలోని అమ్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులాదేవి అన్నారు. శుక్రవారం పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు సత్తయ్య, శివరాం, శారద, హరిలాల్, సునీత, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించాలి

బచ్చన్నపేట: పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ 10 జీపీఏ సాధించాలని జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం వాణీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్‌ను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి పంటకు నీరందించాలి



బచ్చన్నపేటలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో పంటలు ఎండుతున్నాయని ప్రభుత్వం గోదావరి జలాలను తీసుకొచ్చి పంటలు ఎండకుండా చూడాలని రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నె సిద్ధిలింగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు భారీగా తగ్గడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్నారని చేతికి వచ్చే దశలో పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, నాయకులు సకాలంలో స్పందించి గోదావరి జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, చెంద్రారెడ్డి, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, దూడల కనుకయ్య, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, బావండ్ల కృష్ణంరాజు, షబ్బీర్, సిద్ధిరాంరెడ్డి, జావీద్, రాధ, అంజనేయులు, ఉపేందర్‌రెడ్డి, సందీప్, సిద్ధులు పాల్గొన్నారు.

ధర్నాకు పార్టీకి సంబంధం లేదు

బచ్చన్నపేట మండల కేంద్రంలో కొందరు నాయకులు ధర్నా, రాస్తారోకోలు చేస్తున్నారని వాటికి బీఆర్‌ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ. ఫిరోజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కొందరు నాయకులు తమ వ్యక్తి గత ప్రయోజనం కోసం ధర్నాలు చేస్తున్నారని పార్టీ హైకమాండ్ నుండి ఎలాంటి ఆదేశాలు లేవని అన్నారు.

మహనీయుడు కాన్షీరాం



పాలకుర్తి: నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

జనగామ రూరల్: జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడు కాన్షీరాం అని అని ధర్మస్వరాజ్ పార్టీ జిల్లా బాధ్యుడు చిరంజీవి అన్నారు. కాన్షీరాం జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, నరేష్, రవి, పరశురాం, ఉమ, సందీప్‌కుమార్, లక్ష్మణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి వేడుకలు

పాలకుర్తి: పాలకుర్తిలో కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జ్ చిలుమల కృష్ణ అన్నారు. శుక్రవారం బహుజన పితామహుడు కాన్షీరాం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ సోమారపు ఉపేందర్, కొడకండ్ల మండల అధ్యక్షుడు ఎల్బుగొండ కుమార్, చెరిపెల్లి రమేష్, చీటూరి రమ, చిలుముల అశోక్, చిలుమ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం

పెద్దవంగర: చిన్నారులు, గర్భిణులు, తల్లులకు అంగన్‌వాడీ కేంద్రంలో అంకిత భావాలతో చేపట్టిన సేవలకు గాను సత్కారం పొందారు. మండలంలోని గంట్లకుంట అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వరూపకు గౌరవం దక్కింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఉమెన్స్ అచీవర్స్‌మెంట్ అవార్డు-2024 కార్యక్రమంలో చేపట్టారు. మంత్రి సీతక్క, అధికారుల చేతుల మీదుగా స్వరూప సన్మానం పొందారు.

సీటీ స్కానింగ్ సేవలు ప్రారంభించండి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్

జనగామ/జనగామ రూరల్: జనగామ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సీటీ స్కానింగ్ సేవలతో పాటు మోడల కూరగాయల మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో కల్యాణం లింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలో సీటీ స్కాన్ సేవలు అందుబాటులో లేకపోవడంతో నిరుపేద కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. మోడల్ కూరగాయల మార్కెట్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గోపి, వెంకట మల్లయ్య, లలిత, కల్యాణి, అబ్రహం లింకన్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



టీకా వేస్తున్న డాక్టర్ ప్రియాంక

తరిగొప్పుల: పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పక వేయించాలని మండల పశువైద్యాధికారి ప్రియాంక సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో 380 పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు చెప్పారు. నేటి నుంచి ఏప్రిల్ 12వ తేది వరకు మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. నాగరాజు, గోపాలమిత్రలు రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

కడియం కావ్యను ఎంపీగా గెలిపిస్తాం



కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించుకుంటామని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, చిల్పూరు ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో కడియంతో కలిసి పార్టీ నాయకులు కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి మద్దతు తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రత్నాకర్‌రెడ్డి, పిట్టల ఎలయ్య, పేరాల సుధాకర్, జయప్రకాష్, చొక్కయ్య, బొట్టు చేరాలు, ఆనందం, గుర్రపు యాదగిరి, రాములు, రఘుపతి, అశోక్‌పాల్ ఉన్నారు.

రఘునాథపల్లి: మండలానికి చెందిన మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో శివప్రసాద్, కిరణ్‌గౌడ్, కుమార్, శ్రీను, భాస్కర్, హరీష్, భరత్, కార్తీక్ తదితరులు కావ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కవిత అరెస్ట్‌పై బీఆర్‌ఎస్ నిరసన



బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

జనగామ/పాలకుర్తి టౌన్: బీఆర్‌ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. నల్ల జెండాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరంగల్- హైదరాబాద్ నేషనల్ హైవేపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎస్సై సృజన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులను అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు. పాలకుర్తి టౌన్ రాజీవ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేశారు. పసునూరి నవీన్, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ఎల్లయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ వేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డేగూడెంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, కులస్తులు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కుల్లా మోహన్‌రావు, బోరిగం నర్సింగం, చంద్రమౌళి పాల్గొన్నారు.

నప్కల్ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా హరికిషన్

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామంలోని సీతారామస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా గ్రామానికి చెందిన కోరుకొప్పుల హరికిషన్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రామాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు హరికిషన్ పేరును ఎంపీటీసీ పాశం శిరీష, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాశం సురేష్‌లు ప్రకటించారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులలో సమస్యల వల్ల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అధికారులు, నాయకులు వారి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని జనగామ జాక్ కన్వీనర్ మంగళంపల్లి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు కోసం వచ్చిన ప్రజలను ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. కార్తిక్, కౌశిక్, నర్సింగ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌ల ప్రకటనపై హర్షం

దేవరుప్పుల : పలు సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ల ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయమని పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పెద్ది కృష్ణమూర్తి, శ్రీరాములు, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన మర్రి వీరేష్ మృతి చెందడంతో అతనితో చదువుకొన్న పదో తరగతి మిత్రులు శుక్రవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మేటి హైమావతి, నర్మెట్ట మంజుల, మోడపల్లి సోమన్న, మహేందర్, నక్క సారయ్య, మహేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎంపీఓపై విచారణ జరపాలి

చిల్పూరు: మండలంలో అవినీతికి పాల్పడుతున్న ఎంపీఓ మధుసూదన్‌పై విచారణ జరపాలని, మండల పరిషత్ నిధులపై వివరణ ఇవ్వాలని ఎంపీడీఓ బర్మావత్ శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీకి నాయకుడు, వెంకటాద్రిపేట ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీఓ మధుసూదన్ పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులకు గురిచేస్తూ గ్రామ సభలు నిర్వహించకుండా వారితో తీర్మానాలు చేయిస్తున్నాడని ఆరోపించారు.

ఎద్దడి నివారణకు చర్యలు

దేవరుప్పుల: వేసవిలో తాగునీట ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామనీ ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురంలో బోరు మోటరు పనులను ఆమె ప్రారంభించారు.

ఎన్నికల్లో నిబంధనలు పాటించాలి



పాలకుర్తి టౌన్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిబంధనలు పాటించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్, లింగారెడ్డి, పోలీసులు ఉన్నారు.

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన గుండ నర్సయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలియగానే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గాదె మహేందర్‌రెడ్డి, పేర్ని రవి, వెంకటయ్య, యాదగిరి, అబ్బసాయిలు, వీరస్వామి, రాములు, శ్రీను, మహేందర్, శ్రీశైలం, కుమార్ ఉన్నారు.

పరామర్శ



జఫర్‌గఢ్: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొనె జైపాల్‌రెడ్డి తల్లి గొనె నాగలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, గండి రమేష్, జైపాల్‌రెడ్డి, గాదెపాక సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలంలోని కడవెండికి చెందిన సీనియర్ నాయకుడు పోతిరెడ్డి రాయపురెడ్డి సతీమణి బీజీతమ్మ, ఎరువ భాల్‌రెడ్డి(గుర్రం) సతీమణి మృతిచెందగా.. బీఆర్‌ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

గోవులను పట్టుకున్న పోలీసులు

కొడకండ్ల: అక్రమంగా డీసీఎం వాహనాల్లో తరలిస్తున్న గోవులను మండలకేంద్ర శివారులో పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొడకండ్ల మీదుగా రెండు డీసీఎం వాహనాల్లో 126 గోవు, లేగలను అక్రమంగా తరలిస్తున్నట్లు చెప్పారు. స్థానిక మోడల్‌స్కూల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన డీసీఎం డ్రైవర్లు వి.కృష్ణ, వి.సునీల్‌లను అదుపులోకి తీసుకొని పట్టుకున్న గోవు, లేగలను గోశాలకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

నాయబ్ తహసీల్దార్‌పై దాడి సరికాదు



ఫిర్యాదు చేస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

జనగామ: జనగామ తహసీల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న నాయబ్ తహసీల్దార్ జగన్‌పై దాడిని టీఎన్‌జీఓ తరఫున ఖండిస్తున్నట్లు శుక్రవారం ఆ సంఘ అధ్యక్షుడు ఎండీ ఖాజా షరీఫ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలే తప్ప, భౌతిక దాడులకు దిగడం సరికాదన్నారు. దాడి చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సై సృజన్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంట కార్యదర్శి పెండెల శ్రీనివాస్, రాజనర్సయ్య ఉన్నారు.